

**దసరా నాటికి ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి** 3లో..

# నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784


**రిపోర్టర్లు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**


ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | గురువారం | 17 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 45 | పేజీలు : 8 | వెల : 4/-



# బనకచర్ల ముచ్చటే రాలే!

- అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
- కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

3లో..

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

# సన్నీళ్లు!

## తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్



- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం
- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ
- ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి

మిగతా 2వ పేజీలో..

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్



- ఎంపిటిసి, జడ్పీటిసీ స్థానాల ఖరారు
- రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు
- 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ

మిగతా 2వ పేజీలో..

# కాళేశ్వరంలో అవినీతి జలగలు



- ఎసిబి దాడులతో పట్టుబడుతున్న అధికారులు
- అవినీతిపై దృష్టి సారించిన ఇడి

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య : కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఎసిబి దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయటపడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷-లాట్‌లు,

మిగతా 2వ పేజీలో..



# నిమిష కేసులో కొత్త మలుపు

- బ్లడ్‌మనీకి అంగీకరించేది లేదన్న మృతుడి సోదరుడు
- న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి
- ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి

మిగతా 2వ పేజీలో..

# నిధులు రాహుల్‌కు.. నీళ్లు చంద్రబాబుకు

- బూడిద తెలంగాణ ప్రజలకు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ వ్యంగ్య విమర్శలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయ్యిందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి అన్నారు. తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.. బూడిద తెలంగాణ ప్రజలకి! అని తెలిపారు. బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి.... గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? అంటూ

మిగతా 2వ పేజీలో..

## టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

- కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన
- కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు
- బిఆర్ఎస్‌కు అనుబంధంగా కార్మిక సంఘం

2లో..

# రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

- 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు

మిగతా 2వ పేజీలో..

# మహిళలకు స్వయం ఉపాధి

- కోటి మందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి- నేటి ప్రభాత సూర్య :**

మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు-

మిగతా 2వ పేజీలో..



# బనకచర్లపై చర్చ జరగలేదంటారా ?

- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన

మిగతా 2వ పేజీలో..

# ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

## లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు పొడిగించింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ.50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంతోపాటు కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. భారీగా నగదు, ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం కనకరత్నంను అరెస్టు చేసినట్లు- ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్

## నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ పోలీసులు తాజాగా నలుగురిని అరెస్టు చేశారు. జోగుల నరేష్, వెంకటేశ్, వంశీ, ఓంకార్‌లను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత ఎవరూ సంప్రదించని 19 చెక్కుల సొమ్మును వీరు కాజేశారు. ఫోర్జరీ పత్రాలతో వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. నిందితుల్లో ఒకరైన జోగుల నరేశ్ మాజీ మంత్రి పేషీలో పనిచేసినట్లు తెలుస్తోంది. లబ్దిదారులకు చెందాల్సిన వీటిని వీరు తమ ఖాతాల్లోకి మళ్లించారు.

# రాష్ట్రపతి భవన్‌లో కన్నప్ప ప్రదర్శన

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**
మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన భక్తి చిత్రం 'కన్నప్ప'. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈ సినిమాని ప్రత్యేకంగా ప్రదర్శించారు. సినిమా చూసిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారులు.. విష్ణు నటనను కొనియాడారు. ఈ స్పెషల్ షోపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. భక్తి కథ, సాంస్కృతిక ప్రాముఖ్యానికి దక్కిన ఈ గుర్తింపు గర్వకారణమని పేర్కొంది. శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన ఈ సినిమా జూన్ 27న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. విష్ణు నటన, ఎమోషన్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రుద్రగా ప్రభాస్, శివపార్వతులుగా అక్షయ్‌కుమార్- కాజల్, కిరాతుడిగా మోహన్‌లాల్ అలరించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు.

# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం



**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని కేసీఆర్ అన్నారు. మహాత్మా పూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభంజన్ మృతికి కెటిఆర్, హరీష్ రావు, కవిత తదితరులు కూడా సంతాపం తెలిపారు.

# నిమిష కేసులో కొత్త మలుపు



**మొదటిపేజీ తరువాయి..**

సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటు-ంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు-ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటు-ంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కో) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

# టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

- కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన
- కెటిఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు
- బిఆర్ఎస్‌కు అనుబంధంగాన కార్మిక సంఘం



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎంఎల్ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్దేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు- తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు- అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్దేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ-కరణలను బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీ-కరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు. బొగ్గుగని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెటిఆర్ వెల్లడించారు.

# సన్నీళ్లు!

**మొదటిపేజీ తరువాయి..**



ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం. అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# నిధులు రాహుల్‌కు.. నీళ్లు చంద్రబాబుకు

**మొదటిపేజీ తరువాయి..**

సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ నిలదీశారు. కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో...ఈ రోజుతో తేలిపోయిందని స్పష్టం చేశారు. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!.. ఒక్క మాట గుర్తు పెట్టుకో.. ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటు-న్న రాబందుల పని తప్పక పడతామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు.

# త్వరలో

**మొదటిపేజీ తరువాయి..**

స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది. ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీసీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీగా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

**మొదటిపేజీ తరువాయి..**

వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరి కొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి. ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టుబడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు. క్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ఫ్లాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టు-బడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది. మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ కూడా ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటు-న్నారు. ఏసీబీ ఏప్రిల్‌లో ఆయనను అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, విలాసవంతమైన విల్లాలు, భూములు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు వంటి ఆస్తులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు- ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు-బడులుగా మళ్లించినట్లు- ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

# బనకచర్లపై చర్చ జరగలేదంటారా ?

**మొదటిపేజీ తరువాయి..**

మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు. రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదన్నారు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

**మొదటిపేజీ తరువాయి..**

రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

# మహిళలకు స్వయం ఉపాధి

**మొదటిపేజీ తరువాయి..**

చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు-న్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క



# దసరా నాటికి ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి

**పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

# ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు

- బెదిరింపులు అన్నీ ఫేక్ అని తేల్చిన పోలీసులు
- ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడి అరెస్ట్

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

దేశ రాజధాని ఢిల్లీలో పలు స్కూళ్లకు వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఐదు ప్రైవేట్ స్కూళ్లకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం కలకలం రేపింది . దీంతో అధికారులు వేగంగా స్కూళ్లను ఖాళీ చేయించారు. పెద్ద ఎత్తున భద్రతా తనిఖీలు చేపట్టారు అధికారులు. ఢిల్లీలోని స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం ఇది వరుసగా మూడో రోజు కాగా.. ఇప్పటిదాకా వచ్చిన బెదిరింపులు అన్నీ ఫేక్ అని పోలీసులు తేల్చారు. ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం వేరువేరు సమయాల్లో 5 స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు తెలిపారు అధికారులు. ఉదయం 5 :26 గంటలకు ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్ కి బెదిరింపులు వచ్చాయని.. ఆ తర్వాత 6: 30 గంటలకు వసంత్ కుంజ్ లోని వసంత్ వ్యాలీ స్కూల్ కి, 8 : 12 గంటలకు హౌజ్ ఖాస్ లోని మదర్ ఇంటర్నేషనల్ స్కూల్ కి, 8: 11 నిమిషాలకు వెస్ట్ విహార్ లోని రిచ్ మాండ్ స్కూల్ కి బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు- తెలిపారు అధికారులు. విషయం తెలుసుకున్న వెంటనే స్కూళ్లకు చేరుకున్న భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారని.. ఎక్కడా కూడా అనుమానాస్పద వస్తువులు లభించలేదని స్పష్టం చేశారు అధికారులు. ఈ క్రమంలో ముందు జాగ్రత్త చర్యగా పలు స్కూళ్లకు సెలవు ప్రకటించాయి యాజమాన్యాలు. మొత్తం మీద, ఇటీవల కాలంలో ఢిల్లీలోని తొమ్మిది పాఠశాలలకు ఇటు-వంటి పది బెదిరింపు ఈమెయిల్స్ వచ్చినట్లు- తెలిపారు అధికారులు. స్కూళ్లకు వచ్చిన బాంబు బెదిరింపు ఈ మెయిల్స్ అన్ని ఫేక్ అని తేల్చిన అధికారులు అనుమానాస్పద వస్తువులేవి లభించలేదని స్పష్టం చేశారు.



# కొత్తకురుమ్మ సత్తయ్య... రాందాస్‌కు అప్రీసియేషన్ సర్టిఫికెట్ ప్రధానం

**హైదరాబాద్-నేటి ప్రభాత సూర్య:**

ఉత్తమ పనితీరు కనబరిచినందుకుగాను మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా డిసిసిబి చైర్మన్, టి జి సి ఏ బి వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు సీఈవో రాందాస్ కు అప్రీసియేషన్ సర్టిఫికెట్, మెమ్నెంటో ప్రధానం చేశారు. నాబార్డు 44 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని తెలంగాణ రీజినల్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో సహకార, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, నాబార్డ్ సిజియం బి. ఉదయ భాస్కర్, టి జి సి ఏ బి చైర్మన్ ఎం. రవీందర్ రావు, ఆర్ సి ఎస్ సురేంద్రమోహన్, చైర్మన్ కె. రవీందర్ రావు సమక్షంలో. సహకార మరియు జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా అత్యుత్తమ పనితీరు అవార్డును అందుకున్నారు. తుర్కయంజాల్ రైతుసంఘం ద్వారా గోదాముల నిర్వహణ , లాకర్ల సదుపాయము, రైతులకు నాణ్యమైన ఎరువుల సరఫరా, వ్యవసాయ వ్యవసాయేతర ఆర్థిక సేవలు, సంఘ ఆధ్వర్యములో చేపట్టిన సామాజిక కార్యక్రమాలు , సంఘము ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను ఈ అవార్డును అందజేశారు.

# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

- అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
- కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకరాం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ- కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ-సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# సవాళ్లు విసరడం.. పారిపోవడం రేవంత్ నైజం

- ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేద్కర్ ఊహించలేదు
- దళిత బంధు సాధన సమితి సమావేశంలో కెటిఆర్ ఫైర్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు- పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు-న్నారని ఫైరయ్యారు. నాగార్జున సాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ-ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ-ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు- వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు-మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.



# ట్రంప్ ప్రకటనలపై సమాధానం ఇవ్వాలి

- పార్లమెంట్ వేదికగా ప్రధాని స్పందించాలి
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరామ్ డిమాండ్

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించడానికి సమాయత్తం అవుతోంది. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ తానే చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేశ్ భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యాలను ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు చేశారు.

# ఆదిభట్ల శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్



**పర్యావరణ పరిరక్షణతోనే సమస్త ప్రాని కోటి మనుగడ. ఏ జి ఎం సతీష్.**

**ఆదిభట్ల-నేటి ప్రభాత సూర్య:**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుంబించాలని పర్యావరణ పరిరక్షణతోనే సమస్త ప్రాని కోటి మనుగడ సాగుతుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల దిల్ సుఖ్ నగర్ జోన్ ఏజీఎం సతీష్ అన్నారు. గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా ఆదిభట్లలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏటీఎం సతీష్ మాట్లాడుతూపర్యావరణాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఒక్కరూ ఒక్కొక్క చెట్టు ను తమ పుట్టినరోజు సందర్భంగా రెండు చెట్లను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ ఐ లు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లం వెంకటేశం గౌడ్ డీన్లు, ఇన్చార్జీలు ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యా ర్థులు పాల్గొన్నారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి మరి యు పచ్చదనాన్ని పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడా నికి శ్రీ చైతన్య విద్యాసంస్థలు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ నిర్వహించడం జరిగింది. పచ్చదనం పరిశుభ్రత భాగంగా ఆదిభట్ల శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్స్ సతీష్ గారు హుస్సేన్ గార్ల ఆధ్వర్యంలో స్కూల్ సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటి నీరు పోయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏ జీ ఎం సతీష్ విద్యార్థులను ఉద్దేశించి పర్యావరణం పై జరుగుతున్న ప్రయోగాల జీవకోటి మనుగడకు ముప్పు వాటిల్లేందుకు మానవులే కారణమవుతున్నారని విచక్షణారహితంగా చెట్లను నరికి వేయడం వలన మానవ వినాశనం అవుతుంది కావున ప్రతి ఒక్కరూ ఒక్కొక్క చెట్టును తమ పుట్టినరోజు సందర్భంగా రెండు చెట్లను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మానవాళి భవిష్యత్తుకు వెలుగుల నింపి రేపటి భావితరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ ఐ లు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డిగారు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లం వెంకటేశం గౌడ్ డీన్లు, ఇన్చార్జెస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి ఏసీపీ సాయిబాబ బదిలీ

- అభిలాష్ ఘటనపై కమిషనర్ సీరియస్
- మరో ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లపై త్వరలో వేటు

**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య:**

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ అభిలాష్ ఘటన పెద్ద దుమారం రేపుతున్నది. ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ల లాగిన్లను వినియోగించి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. ఇదే అదనుగా జోనల్ కమిషనర్ లాగిన్ ను వాడేందుకు ప్రయత్నించి అడ్డంగా బుక్కయ్యాడు. అడ్డదా రిలో వందల సంఖ్యలో అనధికారిక భవనా లకు అక్యూపెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేసి నట్లు ఆరోపణలు రావడం, ఇతర కంప్యూటర్ ఆపరేటర్ల ప్రమేయం ఏ మేర ఉందో ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం శేరిలింగంపల్లి జోన్ ఏసీపీ సాయిబాబను సికింద్రాబాద్ జోన్ ఏసీపీ బదిలీ చేశారు. సాయిబాబ స్థానంలో మెహ్రాకు బాధ్యతలు అప్పగించారు. అభిలాష్ ఘటనను సీరియ స్ గా తీసుకున్న కమిషనర్ శేరిలింగంపల్లి టౌన్ప్లానింగ్ విభాగంలో ప్రక్షాళన చేపట్టా లని నిర్ణయించి ఈ మేరకు ఏసీపీకి స్థానం చలనం కల్పించారు. టౌన్ప్లానింగ్ విభాగంలో మరిన్ని బదిలీలు ఉండే అవకాశం లేక పోలేదు. దీంతో పాటు ఇద్దరు ఆపరేటర్లపై వేటుపడే అవకాశాలు ఉన్నాయి. వీరి వ్యవహారంపై అంతర్గత విచారణ జరుతున్నట్లు తెలిసింది. ఇందులో ఒక ఆపరేటర్ తన సొంత వాహనంలో ఏసీపీని తీసుకువెళ్తూ సైట్ విజి ట్లో హల్చల్ చేస్తున్నట్లు ప్రచారం జరుగు తున్నది. టౌన్ప్లానింగ్ సీపీతో పాటు జోనల్ కమిషనర్ కూడా ఇక్కడ పనిచేసేందుకు ఇష్టంగా లేరని, జరుగుతున్న పరిణామాలతో ఇతర చోటుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు ఉద్యోగుల్లో చర్చ జరుగుతున్నది.

# సంపాదకీయం

## చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం!


దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ.. మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు.

విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయ లేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండ లాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకాపూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు.

తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్ర మాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పుల పాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేం దుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వ రంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపు ణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనక చర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పల వరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన విని పిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం,పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టు లతో పాటు అటు ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగు తున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకు న్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు.

ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్‌ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు- దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజె క్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్‌ఎస్ సర్కారు ఇచ్చిం దని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

## రవితేజకు పితృవియోగం



**నేటి ప్రభాత సూర్య - ఇంటర్‌నెట్ డెస్క్ :** టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్‌లోని జగ్గంపేట.

# ముఖం చాటేసిన వర్షాలు

### నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన
### వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం



**నేటి ప్రభాత సూర్య - ఇంటర్‌నెట్ డెస్క్:**

అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూ రుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవ డంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు- వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధా రణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు- వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధార ణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పిన పాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు.నాలుగైదు రోజుల్లో ఆయకట్టు మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరుపంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాల పైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మ రంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతు న్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొల వకపోవ డంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతు న్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు- వర్షపాతం నమోదైంది.

# దరఖాస్తులు పరిశీలించాక కొత్త కార్డులు

### ఆన్‌లైన్‌లో పరిశీలన అయ్యాక జారీ

**నేటి ప్రభాత సూర్య - ఇంటర్‌నెట్ డెస్క్:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర పక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కార్డుల పంపిణీచేసే అవకాశముందని అధికా రులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి ఉందని చెబుతున్నారు. సీఎం సం దేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు ప ంపిణీ చేశారు.గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తా మని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్‌కార్డులతో పాటు, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త



సభ్యుల పేర్లు చేర్చే పక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్ లలో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసు కున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యు లను చేర్చటం, కార్డుల జారీ పక్రియ నిర్వహిస్తోంది. అప్లి కేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమ కు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.

# రోడ్డు పక్కన పసికందు వదిలివేత

### అక్కున చేర్చుకున్న గ్రామస్థులు


**జనగామ, నేటి ప్రభాత సూర్య :** జిల్లాలో ఓ దారుణ ఘటన చోటు-చేసుకుంది. కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జనగామ జిల్లాలో ఇప్పుడు కలకలం సృష్టించింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో.. సమీపంలోని స్థానికులు నిద్ర లేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి.. స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం చుట్టు-పక్కల అంతా వెతికినా లాభం లేకపోయింది. బిడ్డకు సంబంధించిన వారు ఎవరూ కనిపించకపోవడంతో గ్రామ పెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

### రైతుల్లో తీవ్ర ఆందోళన.. భయం- ఉన్నది ఊడ్చేలా ఉన్నారన్న ఆందోళన

**అమరావతి- నేటి ప్రభాత సూర్య :**

అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే పక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటీ- రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ పక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి కంపెనీల ఏర్పాటు- కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడే సమీకరించాలా? లేదా కొంత కాలం వేచి ఉండాలా అనే ఆలోచనలో పడ్డట్లు- తెలిసింది. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ- సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ పక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ పక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు- గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ- ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీలైనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీలైన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.



## ట్రాన్స్ఫార్మర్ కోసం రైతుల నిరసన



**కరీంనగర్ (గన్నేరువరం)-నేటి ప్రభాత సూర్య:** ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం గద్దె నిర్మించి ఆరు నెలలు గడచినప్పటికీ కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం లేదని మండలంలోని చాకలివాని పల్లె రైతులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలే వర్షాలు లేక నానా పాట్లు పడి నాట్లు పూర్తి చేసుకుంటే అస్తవ్యస్తమైన కరెంటుతో మోటర్లు నడవక నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఏఈ ఆంజనేయులు అడిగితే రూ. 25000 ఇస్తేనే కొత్త ట్రాన్స్ఫార్మర్ పెడతామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు అందిస్తున్నామని గొప్పగా చెప్పుకుంటుంటే విద్యుత్ అధికారుల తీరుతో రైతులు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏఈ ఆంజనేయులుపై తక్షణం ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ,కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఏ ఈ ఆంజనేయులును వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు ఎవరి దగ్గర ఒక్క రూపాయి అడగలేదని అన్నారు.. ఈ కార్యక్రమంలో చాకలి వాని పల్లె రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అప్పు ఒత్తిడితో ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

**మంచిర్యాల, జూలై 16 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** మంచిర్యాల పట్టణంలోని రాంనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ కలీం మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే, ఐదు నెలల క్రితం రాంనగర్‌కు చెందిన శ్రీనివాస్ వద్ద రూ.50,000 అప్పుగా తీసుకున్న కలీం, ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో జాప్యం చేశాడు. ఈ నేపథ్యంలో అప్పు ఇచ్చిన శ్రీనివాస్, కలీంకు అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, అతని కుటుంబాన్ని బెదిరించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ విషయంలో సోషల్ మీడియాలో బహిరంగ పరస్తానని హెచ్చరించడంతో కలీం తీవ్ర మనస్థాపానికి గురై 'ఆల్ అవుట్' విషాన్ని సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కలీం పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జంక్షన్ కూల్చివేతను అడ్డుకున్న యువకుడు



**మంచిర్యాల, జూలై 16 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ థియేటర్ చౌరస్తాలో ఇటీవలే నిర్మించిన ట్రాఫిక్ జంక్షన్‌ను కూల్చివేస్తున్న దృశ్యాలను చూసి స్థానిక యువకుడు ఒక్కసారిగా ఆందోళనకు దిగాడు. మంగళవారం ఉదయం జెసిబి బకెట్లోకి ఎక్కి కూర్చొని అధికారులు చేపట్టిన కూల్చివేత పనులను అడ్డుకున్నాడు. ప్రజల పన్ను డబ్బుతో నిర్మించిన జంక్షన్‌ను కొద్దికాలానికే కూల్చేయడాన్ని నిరసిస్తూ యువకుడు సెల్ఫీ వీడియో తీస్తూ నిధుల వృథాపై తీవ్రంగా ప్రశ్నలు వేశాడు. ఈ క్రమంలో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అతన్ని బలవంతంగా బకెట్ నుంచి దింపి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజా ధనాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో యువకుడు చేసిన ఈ చర్య స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది.

## తెల్లకల్లు తయారీ కేంద్రంపై ఎక్సైజ్ శాఖ దాడులు



**మంచిర్యాల, జూలై 16 (నేటి ప్రభాతా సూర్య):** జిల్లాలో నిషేధిత మద్యం తయారీపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపుతోంది. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కళాశాలరెడ్డి ప్రాంతంలో ఉన్న ఒక అనధికార తెల్లకల్లు తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.
దాడిలో భారీ మొత్తంలో తెల్లకల్లు ముడి పదార్థాలు, మద్యం తయారీకి ఉపయోగించే సాధనాలు స్వాధీనం చేసుకున్నారు. మద్యం శాంపిల్స్ ను సేకరించి, రసాయన పరీక్షల కోసం నిజామాబాద్ ల్యాబ్‌కు పంపించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ మద్యం తయారీపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ రకమైన కేంద్రాలపై నిఘా కొనసాగుతుందన్నారు. స్థానికుల సహకారంతో నిషేధిత మద్యం నిర్మూలనకు కట్టుబడి ఉన్నామని ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు.

## పొన్నారంలో వైద్య శిబిరం



**మందమర్రి నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 16:** బుధవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పొన్నారం గ్రామ పంచాయతీ వద్ద డా. రాపాక రమేష్ ఆధ్వర్యం లో వైద్య శిబిరం నిర్వహించారు. అట్టి శిబిరం లో డివై . డియ్యం. %ఢ% హెచ్ ఓ. సుధాకర్ నాయక్ గారు , హాజరై రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుంది ఈ శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి. లు డా. విష్ణుతేజ , భవానీ, అభిజ్ఞ ,శరత్, ఎన్ వి సి హెచ్ పి. డిస్ట్రిక్ట్ ఇంచార్జీ మధుబాబు, ,,ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత,ఆర్బిఎస్కె సిబ్బంది డా. పద్మ ,ఫార్మాసిస్ట్ అజయ్ ఏఎన్ఎం. లత ,సూపర్వైజరు కళావతి , విజయ, టిబి సూపర్వైజర్ కుమార్ ఏఎన్ఎం. లు గ్లోరి,శంకరవ్వ,జ్యోతి మధుసుధన్ ,కుమారస్వామి. ఎస్జీవో. జి ఎన్ ఎం. కీరవాణి. ఓఆర్ డబ్ల్యు. లక్ష్మి మరియు. తదితరులు పాల్గొన్నారు.

## గంగాదేవి బోనాల జాతరను విజయవంతం చేయండి

**మంచిర్యాల, నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జూలై 17:** మంచిర్యాల పట్టణ గోదావరి తీరంలో తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రేపు (గురువారం) ఉదయం 10 గంటలకు గంగాదేవి బోనాల జాతర ఘనంగా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సంఘం సభ్యులు బుధవారం సమావేశమై జాతర ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, "పట్టణంలోని గంగ పుత్రులందరూ కుటుంబ సమేతంగా హాజరై గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి ఆశీర్వాదం పొందాలి. జాతరను ఒక శ్రద్ధాభక్తులతో కూడిన పండుగగా జరపాలి," అని పిలుపునిచ్చారు. జాతరలో ప్రజల భారీ పాల్గొనదలిచిన నేపథ్యంలో, అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు చక్కగా పాల్గొని గంగాదేవి



బోనాల ఉత్సవాన్ని విజయవంతంచేయాలనివిజ్ఞప్తి చేశారు.

## ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన అవసరం: జడ్జి సాయికిరణ్

**లక్షెట్టిపేట్, నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జూలై 16:** ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశ హాలులో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయలు పాల్గొన్నారు. జడ్జి మాట్లాడుతూ, మహిళలు తమ హక్కులపై తెలుసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా డొమెస్టిక్ వాయిలెన్స్ (గృహ హింస) గురించి ప్రతి ఒక్కరు చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు మహిళలు న్యాయ రక్షణ పొందేందుకు దోహదపడతాయని ఆయన తెలిపారు. కా



ర్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా నిర్వహించారు.

## సికిల్ సెల్, అనీమియా పై విద్యార్థులకు అవగాహన

**లక్షెట్టిపేట్, జూలై 16 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):** లక్షెట్టిపేట్ పట్టణంలోని గిరిజన బాలికా ఆశ్రమ పాఠశాలలో బుధవారం సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ పాల్గొన్నారు. వారు విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా రుగ్మతపై వివరించి, ఈ వ్యాధి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై చక్కటి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈ వ్యాధి వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు పరీక్షలు, జాగ్రత్తలు ఎంత అవసరమో వివరించారు. సికిల్ సెల్ లక్షణాలు
తరచూ నలత, శరీరంలో నొప్పులు, చెడు రక్తహీనత లక్షణాలు వంటివి కనిపిస్తాయని చెప్పారు. చికిత్స మార్గాలు తగిన మందులు, సకాలంలో రక్త పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం వలన ఈ వ్యాధిని




నియంత్రించవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింతగా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించాలని వారు కోరారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

## రిటైర్మెంట్ కార్మికులకు కొత్త పెన్షన్ ఆర్డర్లు జారీ



**మందమర్రి, జూలై 16 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):** సింగరేణిలో రిటైర్మెంట్ అయిన కార్మికులకు 11వ వేజ్‌బోర్డు ప్రకారం కొత్త పెన్షన్ ఆర్డర్లు మంజూరు అయ్యాయి. ఈ విషయాన్ని సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్ విలేకరుల సమావేశంలో తెలిపారు.
అయన పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి:
మొదటి విడతలో 282 మంది, రెండవ విడతలో 289 మంది, మూడవ విడతలో 126 మంది కార్మికులకు పెన్షన్ ఆర్డర్లు జారీ అయ్యాయి. మొత్తం 760 మంది దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 697 మందికి ఆర్డర్లు వచ్చినట్లు వెల్లడించారు. మిగిలిన సుమారు 50 మందికి త్వరలో ఆర్డర్లు వస్తాయని, ఆందోళన అవసరం లేదని తెలిపారు.
వాసాల శంకర్ సూచనలు, డిమాండ్లు:

1. కార్మికులు తమ ఆర్డర్ కాపీలను ఆయా గనులు లేదా డిపార్ట్మెంట్స్ కార్యాలయాలనుంచి తీసుకోవాలని సూచించారు.
2. మందమర్రి డివిజన్లో కేకే%-%1 డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. బాహ్యంగా ఫిజియోథెరపీ చేసుకుంటే ₹300 నుంచి ₹500 వరకు ఖర్చవుతుందని వివరించారు.
3. గతంలో ఉన్న 2%ఇ% ఎకో మిషన్‌ను తిరిగి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.
4. గోల్డెన్ సెకండ్ అయిన కార్మికులకు ఉచిత వైద్యసేవలు కల్పించాలని డిమాండ్ చేశారు.
5. డిప్యూటీ సీఎం హామీ ఇచ్చిన విధంగా హెల్త్ కార్డు పరిమితిని ₹10 లక్షల వరకు పెంచాలనీ, సంబంధిత సర్క్యులర్ విడుదల చేయాలని కోరారు.
6. ఇల్లు లేని రిటైర్డ్ కార్మికులకు సింగరేణిలో ఖాళీ క్వాటర్లు ఇవ్వాలన్నా లేకపోతే 200 గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.
7. తక్కువ పెన్షన్ పొందుతున్న కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో సంఘ నాయకులు వీరయ్య, జక్కం రాజన్న, పోలు సంపత్, శనిగారపు రాజేష్, ఆసం కుమార్ అన్న, ఈర్ల సర్జన్, ఈర్ల రాజమౌళి, నాని శంకర్, కోటయ్య, జెట్టి రవి, కొమరయ్య, బచ్చలి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:** మండలం లోని చీమలకుంటపల్లి గ్రామంలో ఇటివలరోడ్ ప్రమాదంలో మరణించిన బామండ్ల నరేష్ కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి బుధవారం పరామర్శించారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అంధజేసారు ఈ కార్యక్రమములో గ్రామశాఖ అధ్యక్షుడు బామండ్ల ఆంజనేయులు సీనియర్ నాయకుడు కుసుంబ తిరుపతి, జంగిటి ప్రకాష్, ధనబోయిన లక్ష్మయ్య, పోలవేని మల్లేశం, కర్ర కొమురయ్య, బామండ్ల అనిల్, బామండ్ల కనుకయ్య, రాజయ్య, బాబు,నర్సయ్య,రమేష్,రాజయ్య,లక్ష్మయ్య,నర్సయ్య, పాల్గొన్నారు.

## చదువుల తల్లి వైష్ణవికి ఘనంగా సన్మానం



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 16):** షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం,కిషన్ నగర్ గ్రామానికి చెందిన దళిత బిడ్డ చదువుల తల్లి వైష్ణవికి బాసర ఐ ఐఐటీలో సీటు సాధించిన సందర్భంగా బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బాబయ్య మాట్లాడుతూ ఒక దళిత బిడ్డ ఐ ఐఐటిలో సీటు సాధించడం చాలా సంతోషకరమని రాబోయే కాలంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించినారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్టల సురేష్ బీజేపీ రాష్ట్ర సభ్యులు వంశీ కృష్ణ వెంకనోల వెంకటేష్ నరసింహ, శివ ,బొక్క కృష్ణ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**మంచిర్యాల, జూలై 16 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డెన్ జూబ్లీ మరియు లయన్స్ క్లబ్ మంచిర్యాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో శరీర పరిశీలన చేసిన వైద్యులు మొత్తం 37 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉన్నట్టు గుర్తించారు. బాధితులను ఉచిత కంటి శస్త్రచికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. శస్త్రచికిత్సలు ఈ నెల 17న ఉచితంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు లబ్ధిపొందడం గమనార్హం. క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## సైబర్ మోసాలు తిప్పికొట్టిన పోలీసులు





**చెన్నూర్, నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి.జూలై 16:** సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నూర్ సీఐ దేవేందర్ రావు సూచించారు. చెన్నూర్‌కు చెందిన రత్న రాజేశ్వరరెడ్డి 50,000 రూపాయలు సైబర్ నేరగాళ్లకు పోగొట్టుకున్న ఘటనలో స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో మోసగాళ్ల ఖాతా ట్రేస్ చేశారు. దాంతో 16,500 రూపాయలను తిరిగి రికవర్ చేసి బాధితుడికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నగదు రికవరీ పత్రాన్ని రాజేశ్వరరెడ్డికి హస్తాంతరం చేశారు. పోలీసులు చూపిన చొరవకు స్థానికులు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

**ఎంపీడీవో కే రాధా రాణి**

**యాచారం, చౌదర్పల్లి లో పర్యటన**

**పంచాయతీ కార్యదర్శులతో సమావేశం**



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 16):** మండలంలో యాచారం, చౌదర్పల్లి గ్రామాలలో యాచారం ఎంపీడీవో కె రాధా రాణి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని సమీక్ష చేశారు. లబ్ధిదారులకు బేస్మెంట్ బిల్లు త్వరగా బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిర్లక్ష్య వైఖరి గ్రామ సెక్రెటరీ చేయొద్దని సూచన చేశారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ సక్రమంగా చేయాలన్నారు. పలు అంశాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెంట్ శైలజ, ఏపీవో లింగయ్య, సెక్రటరీలు, ఈజీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛత పోటీలు



**పీర్జాదిగూడ-నేటి ప్రభాత సూర్య:** పాఠశాల దశనుంచే విద్యార్థులకు స్వచ్ఛత పోటీలు నిర్వహించడం వల్ల విషయ పరిజ్ఞానం మెరుగుపడడమేగాక, విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ టిఎస్వీఎన్ త్రిల్లేశ్వర్ రావు అన్నారు. "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" అను నినాదంతో ప్రారంభమైన 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం 45వ రోజు శ్రీసాయి విద్యానికేతన పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని, విషయ పరిజ్ఞానం మెరుగుపడుతుందని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్,, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, సూపర్వైజర్ ఇ. రాజేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ ర్యాంకర్ వైష్ణవికి సన్మానం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 16) :** షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామంలో మొగిలిగిద్ద గ్రామానికి చెందిన పాండు ,శివలీల దంపతుల కుమార్తె వైష్ణవి త్రిబుల్ ఐటిలో మంచి ర్యాంక్ సాధించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కిషన్ నగర్ లోని వారి స్వగృహంలో వైష్ణవి ని సన్మానించి అభినందించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఆడపిల్ల చదువు అవనికి వెలుగు అని, ఆడపిల్లలు పట్టుదలతో, ఓపికతో చదివితే విజయం మీ బానిస అవుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలలుగన్న భేటీ బచావో బేటి పడావో నినాదం వైష్ణవి లాంటి బాలికల్లో స్ఫూర్తిని నింపిందని అన్నారు. భవిష్యత్తులో వైష్ణవి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్ , మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, చిట్టెం లక్ష్మికాంత్ రెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, విట్యాల నర్సింలు, కావలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, భవితకు ప్రాతినిధ్యం పోచమ్మ తల్లి

**గ్రామ అభివృద్ధి పథంలో మన అందరి బాధ్యత కీలకం ఎమ్మెల్యే శంకర్**

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 16)** షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం సంగెం గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. గ్రామస్థుల ఆత్మీయ ఆహ్వానంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ దేవతా ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున ఎమ్మెల్యేను సన్మానించి తమ అభిమానం చాటారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యదయ్య యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి రఘునాయక్, ఇబ్రహీం, వినయ్ రెడ్డి, జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, సురేష్ రెడ్డి, పల్లె ఆనంద్ కుమార్,వై. గిరి యాదవ్, మధు యదయ్య, భాస్కర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అధికారం కన్నా గ్రామాభివృద్ధి ముఖ్యం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి**

**లక్ష రూపాయల సొంత నిధులతో బోరు మోటర్ బిగింపు**

**కృతజ్ఞతలు తెలిపిన పెంజర్ల గ్రామస్తులు**





**కొత్తూరు, ప్రభాత సూర్య (జులై 16)** గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి సొంత నిధులు రూ. 1 లక్ష తో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలనీలో నీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలపడంతో వెంటనే స్పందించి సొంత ఖర్చులతో బోరు వేయించినట్లు ఆయన తెలియజేశాడు. నీరు పుష్కలంగా రావడంతో పెంజర్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి మామిడి సిద్ధార్థ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరు



**మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**ఎస్ హెచ్ జి ఉత్పత్తి మేల ప్రారంభం**

**కుట్టుమిషన్ శిక్షణ పత్రాల పంపిణి**



**కొత్తూరు, ప్రభాత సూర్య (జూలై 16)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికను పురస్కరించుకొని. కొత్తూరు మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద స్వయం సహాయక సంఘాల ఉత్పత్తి మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. అనంతరం జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి అయిన మహిళా మణులకు చైర్ పర్సన్ చేతుల మీదుగా శిక్షణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళలు ఇలాంటి ఉత్పత్తులు ఎన్నో తయారు చేసి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన తినుబండారాలు చాలా రుచికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్ బాలాజీ,మునిసిపల్ కౌన్సిలర్ లు మాదారం నర్సింహా గౌడ్,జె కరుణ సుదర్శన్ గౌడ్,సోమ్లా నాయక్, రంగారెడ్డి జిల్లా మెప్మా అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ అశోక్,టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ లక్ష్మి,జన శిక్షణ సంస్థాన్ ప్రతినిధి గీత,మెప్మా సిబ్బంది మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెంది తిరుపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి కేక్ తినిపించిన గడ్డం శ్రీనివాస్ యాదవ్**

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 16):** షాద్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు ఇంచార్జ్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నిహితుల మధ్య సాదరంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరయ్య మాట్లాడుతూ... తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీకి తన సేవలతో సమష్టిగా పనిచేస్తున్న నాయకుడిగా ప్రశంసించారు. జన్మదినం ఆయనకు ఆనందం, ఆరోగ్యం, ఆయుష్షుతో కూడిన విజయ మార్గాన్ని తీసుకురావాలంటూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రముఖులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యదయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, పురుషోత్తం రేడ్డి, జితేంద్రర్ రేడ్డి, రఘు నాయక్, శ్రీను నాయక్, హరినాథ్ రెడ్డి, గూడవీరశం, జగదీశ్వర్ అప్ప, బాల రాజు గౌడ్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, గంగ మోని సత్తయ్య, కృష్ణారెడ్డి, కొప్పునూరిప్రవీణ్, జయప్రకాశ్, రవితేజ, దిలీప్, అశోక్ తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



### నాగర్ కుంట గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నిక:

**గ్రామ యువజన అధ్యక్షునిగా పార్వతి విజయ్**



**షాబాద్: నేటి ప్రభాత సూర్య:** షాబాద్ మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి గారు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్చార్జి సయ్యద్ ఖాలిద్ అహ్మద్ గారు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండగల నాగేందర్ రెడ్డి గారు యూత్ కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ ఇన్చార్జులు రామచంద్ర రెడ్డి, జి .అరవింద్ గారు చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు మోత్కుపల్లి మహిపాల్ అసెంబ్లీ ఇన్చార్జి మహమ్మద్ అబ్దుల్ వసీం గారి ఆదేశాల మేరకు ఈరోజు షాబాద్ మండలంలోని నాగర్కుంట గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పార్వతీ విజయ్ ఇంకా బూత్ అధ్యక్షులు సోషల్ మీడియా అధ్యక్షులు ఎంపికను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి సురేందర్ ఎన్నిక చేసి నియామపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కమిటీలకు %ఔజు౯ ౯జ% యాప్ ద్వారా మండల లోని ప్రతి గ్రామంలో వేయడం జరుగుతోందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నారకుంట గ్రామం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బోనాల పండుగ సంబరాలు



**షాబాద్ -నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ సాంప్రదాయానికి నిదర్శనంగా నిలిచే బోనాల పండుగ ఈ సంవత్సరం కూడా ఘనంగా అట్టహాసంగా నిర్వహించబడింది మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని వాయిద్యాలనాదం మధ్య డప్పు ధనులతో పోతురాజుల ఆటలతో శోభయమానంగా జరిగింది. మహిళలు పసుపు కుంకుమ పూలతో బోనాలను భక్తిశ్రద్ధలతో తయారు చేసి తీసుకెళ్లారు చిన్నారులు యువత పెద్దలు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు విశేషంగా అలంకరించిన బోనాలకు బహుమతులు అందజేశారు, మొదటి బహుమతి" రేణుక " మహిళకు ఇవ్వగా రెండవ బహుమతి" ఇందు "అనే మహిళకు అందజేశారు. పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి పండుగలు మన సంస్కృతిని సాంప్రదాయాలను పునరుద్యోగించేందుకు సహకరిస్తాయని అభిప్రాయపడ్డారు.

## పార్కు స్థలాల కబ్జాలను ఉపేక్షించం



**తుర్కయంజాల్- నేటి ప్రభాత సూర్య** పార్కు స్థలాల పరిరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తుర్కయంజాల్ పురపాలక సంఘం కమిషనర్ కే.అమరేందర్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కమ్మగూడ జార్జ్ వెంచర్ కాలనీలో పార్కు స్థలంలో వేసిన రోడ్డును జెసిబి సహాయంతో మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్కులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో డీఈ బిక్షపతి, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది శ్రీధర్ రెడ్డి, తదితరులుపాల్గొన్నారు.


## చదువుల తల్లి వైష్ణవికి ఘనంగా సన్మానం



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 16):**

షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం,కిషన్ నగర్ గ్రామానికి చెందిన దళిత బిడ్డ చదువుల తల్లి వైష్ణవికి బాసర ఐ ఐటీలో సీటు సాధించిన సందర్భంగా బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బాబయ్య మాట్లాడుతూ ఒక దళిత బిడ్డ ఐ ఐటిలో సీటు సాధించడం చాలా సంతోషకరమని రాబోయే కాలంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించినారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్టల సురేష్ బీజేపీ రాష్ట్ర సభ్యులు వంశీ కృష్ణ వెంకనోల వెంకటేష్ నరసింహా, శివ ,బొక్క కృష్ణ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్‌కు టీబీజీకేఎస్ పగ్గాలు



**చెన్నూర్ నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 16:**
తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం. గులాబీ పార్టీకి అనుబంధంగా సింగరేణిలో పనిచేస్తోంది. ఉద్యమం నేపథ్యంలోనే సింగరేణిలో సంఘం పురుడు పోసుకుంది. రెండుసార్లు కార్మిక గుర్తింపు సంఘంగా పనిచేసింది. ఓటమిని ముందే పసిగట్టిన సంఘం ఇటీవల జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంది. సింగరేణి గుర్తింపు హోదాలో సంఘం కొంత మోదం, మరి కొంత ఖేదం మూటగట్టుకుంది.పీకల్లోతు కష్టాల్లోకి కూరుకు పోయిన సంఘాన్ని ఎంత బలోపేతం చేద్దామన్నా కుదిరే పరిస్థితి లేదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కార్మికులు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను దూరం పెట్టారు. సంఘానికి గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవిత కూడా ఇప్పుడు కుటుంబంకు దూరమైనది. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి కొప్పులు ఈశ్వర్ కు యూనియన్ పగ్గాలు అప్ప జెబుతూ ఆమెను సంఘం నుంచి పొమ్మన లేక పొగపెట్టారనే అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.
కొత్తగా భాద్యతలు చేపట్టిన మాజీ మంత్రి ప్రస్తుత పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కుమ్మరికుంట స్వగ్రామం. గోదా వరిఖని సీఎస్పీ -1 లో సింగరేణి కార్మికుడిగా నియామకం. ఆ తరువాత మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో విధులు నిర్వహించారు.

## గోదావరి నది జలాలపై గట్టి వాదన వినిపించిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి. పార్లమెంట్ నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 16:** తెలంగాణకు కృష్ణా, గోదావరి నదుల జలాల్లో జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరించేందుకు బుధవారం రోజు న్యూఢిల్లీలో అత్యంత కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర జలశక్తి మంత్రి %జ.=%. పాటీల్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి లోకసభ సభ్యుడిగా గడ్డం వంశీకృష్ణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా గట్టి వాదనలు వినిపించారు. ముఖ్యంగా గోదావరి నది ప్రాజెక్టులకు సరైన వాటా లభించకపోవడం వల్ల పలు జిల్లాల్లో సాగు, త్రాగునీరు, అభివృద్ధిపై పడుతున్న ప్రభావాన్ని వివరంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు ,కృష్ణా%-%గోదావరి జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం,తక్షణ చర్యలు తీసుకుని న్యాయం చేయాలన్న డిమాండ్ చేశారు,అంతర్‌రాష్ట్ర జలాల పంపకాల్లో పారదర్శకత, సమానత్వం ఉండాలన్న నిదర్శనం పెద్దపల్లి సహా పలు జిల్లాల్లో సాగు, త్రాగునీటి లోటుపై తీవ్ర ప్రభావం చూపుతోంది.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు .తెలంగాణ జలాలు వ్యాపార అవసరాల కోసం కావు.అవి ప్రజల ప్రాణాధారం అని అన్నారు. ఈ సమావేశం ద్వారా తెలంగాణ జల హక్కుల కోసం జరుగుతున్న పోరాటం లో మరో కీలక మైలురాయి నెలకొంది అని అన్నారు.

## ఇసుక, మట్టిని అనుమతులు లేకుండా రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎస్సై శ్వేత




**చెన్నూర్, నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జూలై 16.**
ఇసుక, మట్టిని ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని భీమారం ఎస్సై శ్వేత హెచ్చరించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భీమారం మండల కేంద్రంలోని ఆవిడం క్రాస్ రోడ్డు వద్ద అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ డ్రైవర్ మచ్చ రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఈ తరహా అక్రమ రవాణాకు పాల్పడితే గట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూమి రక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ చట్టాలను గౌరవించాలని ఆమె కోరారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు





**మంచిర్యాల నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి.జులై 16:**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పీ.ఎస్.ఆర్. గార్డెన్ లో వైభవంగా నిర్వహించబడిన ఇందిరా మహిళ శక్తి సంబరాలు – 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శ్రమ, ఉపాధి, శిక్షణ మరియు కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక అతిథిగా పాల్గొని మహిళల శక్తీకరణపై ప్రాముఖ్యతను వివరిస్తూ విలువైన సూచనలు చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న పథకాలపై స్పష్టతనిచ్చిన మంత్రి, తద్వారా మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వం పై అవగాహన బైక్ ర్యాలీ

**నేటి ప్రభాత సూర్య**
కొవ్వూరు పట్టణం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో "ఫర్ ద నేషన్" (మధ్యవర్తిత్వం %-% దేశం కోసం) అనే థీమ్ పై జరగుతున్న మీడియేషన్ ఫోర్ట్ నేషన్ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర న్యాయధి కార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 10నుండి వరకు 16వరుకు మధ్యవర్తి త్యం పై అవగాహన కల్పించేఉద్దేశ%శీ%తో కల్పించేఉద్దేశవుతో మండల లీగల్ సర్వీసెస్ కమిటి కొవ్వూరు వారి అద్వర్యం లో బుధవారం చైర్మన్ 9వ అదనపు జిల్లా జడ్జి ఎం .అనురాధ అధ్యక్షతన న్యా య వాదులతో బైక్ ర్యాలీ నిర్వ హించారు .కొవ్వూరు కోర్ట్ ప్రాంగణంనుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ డి ఎస్ పి ఆఫీస్ మీదుగారైల్వేస్టేషన్ మీదుగా విజయ్ విహార్ సెంటర్ వరుకు న్యాయ వాదులు బైక్ ర్యాలీ నిర్వ హించారు .చైర్మన్ 9వ అదనపు జిల్లా జడ్జి అనురాధ మధ్య వర్తిత్వం పై మాట్లాడుతూ న్యాయ వాదులు కక్షి దారులు అవగాహన పెంచు కోవాలని మీడియేషన్ ట్రయినింగ్ అయినా న్యాయ వాదులతో మధ్య వర్తిత్వం నిర్వహిస్తూ న్నారని అన్నారు .శాంతియుత జీవనానికి మధ్యవర్తి త్వం సులువైన మార్గం .దీర్ఘ కాలిక సమస్యలపై పోరాడుతున్న కక్షి దారుల మధ్య



మనస్పర్ధలు లేకుండా సత్వర న్యా య కోసం మధ్య వర్తిత్వం ద్వారా సమ న్యాయం జరుగుతుందని వారం రోజుల్లో నాలుగు కేసులు మధ్యత్వం ద్వారా పరిష్కారం అయ్యాయని అని అన్నారు .ఈ కార్యక్రమం లో సీనియర్ సివిల్ జడ్జి జి .వి .యల్ .సరస్వతి .ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయి కృష్ణ బార్ ప్రెసిడెంట్ వి నాగమధు మీడియేషన్ న్యాయ వాదులు . న్యాయ వాదులు పోలీసులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్లో సింగరేణి కార్మికుడి మృతి



**నేటి ప్రభాత సూర్య ప్రతినిధి, జులై 16.**
ఎద్దపల్లి జిల్లా అప్పన్నపేట వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో మందమర్రికి చెందిన సింగరేణి కార్మికుడు సత్యం దుర్మరణం చెందారు. స్థానికుల కథనం ప్రకారం, బుధవారం ఉదయం సత్యం తన కూతురు లావణ్యతో కలిసి స్వగ్రామం ఓదెలకు బయలుదేరారు. ఈ క్రమంలో అప్పన్నపేట సమీపంలో వారి వాహనాన్ని ఓ లారీ వెనుక నుండి ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతతో సత్యం అక్కడికక్కడే మృతి చెందగా, లావణ్యకు తీవ్రమైన గాయాలయ్యాయి. ఆమెను తక్షణమే చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో సింగరేణి కార్మికుల్లో విషాదం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కానిస్టేబుల్‌ను సన్మానించిన ఎస్పీ

**నేటి ప్రభాత సూర్య:**
వరల్డ్ పోలీస్ %ం% ఫైర్ గేమ్స్ %-% 2025 (యు ఎస్ ఏ)లో రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించిన కానిస్టేబుల్ మొహమ్మద్ బాబా ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సత్కారించారు.వరల్డ్ పోలీస్ %ం% ఫైర్ గేమ్స్ %-% 2025 (యు ఎస్ ఏ)లో షాట్‌పుట్ %ం% 110 మీటర్ల పరుగు (35ం వర్గం)లో రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించిన కామారెడ్డి జిల్లా కానిస్టేబుల్ మొహమ్మద్ బాబా ని, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా తమ చాంబర్‌లో సత్కరించి, హృదయపూర్వకంగా అభినందించారు. ప్రస్తుతం ఐ జి పి స్పోర్ట్స్, హైదరాబాద్‌లో అటాచ్‌గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ బాబా, తేది: 27.06.2025 నుండి 06.07.2025 వరకు అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన అంతర్జాతీయ క్రీడా పోటీల్లో మన తెలంగాణ రాష్ట్రం నుండి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి బ్రాంజ్ మెడల్స్ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "మన కామారెడ్డి జిల్లాకు చెందిన కానిస్టేబుల్ మొహమ్మద్ బాబా ప్రపంచ స్థాయి పోటీల యందు రెండు



రెండు బ్రాంజ్ మెడల్స్ గెలవడం పోలీస్ శాఖకు గర్వకారణం. ప్రతిభావంతులు తమ ప్రతిభా పాటవాలు చాటడానికి మేము ఎల్లప్పుడూ సహకరిస్తాము" అని తెలియజేశారు.

## పశువుల వ్యాధులపై రైతులకు అవగాహన సదస్సు



**నేటి ప్రభాత సూర్య:**
వర్షాకాలంలో పశువులకు జాగ్రత్తగా చూసుకోవాలని కంగ్టి మండల పశువుల డాక్టర్. ముస్తాక్ అలీ అన్నారు. బుధవారం కంగ్టి మండలం లోని జిరిగి తండాలో పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించి పశువులకు టీకాలు వేశారు. 240 పశువులకు గేదెలకు చర్మ వ్యాధి నియంత్రణ ముందుగా టీకాలు వేశారు. పశువులకు చర్మ వ్యాధి లక్షణాలు కనిపిస్తే రైతులు వెంటనే సమాచారం అందించాలని ఆయన తెలిపారు.కాగా తండలోని రైతులకు వ్యాధుల పై అవగాహన కల్పించారు .ఇందులో 42 మంది రైతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు .

## కుట్టు మిషన్లు పంపిణీ



**తుర్కయంజాల్- నేటి ప్రభాత సూర్య**
మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు.బుధవారం తొర్రూర్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వయం ఉపాధి టైలరింగ్‌లో శిక్షణ పొందిన203 మంది మైనార్టీ మహిళలకు రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి తో కలసి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభు త్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఊబేదుల్లా కోత్వాల్, మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

## సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



**నేటి ప్రభాత సూర్య**
కొవ్వూరు ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కు తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెం కటేశ్వ రరావు అన్నారు. కొవ్వూరు మండలం నందమూరి, దొమ్మేరు గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్ర మాన్ని బుధవారంనిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయ కులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ, పథకాలు ప్రజలకు వివరించి కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు సత్వరం పరిష్కారం చేయాలని అధికారులను సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకునరు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మా ట్లాడుతూ జగన్ నవరత్నాలు పేరిట రాష్ట్ర ప్రజలను వంచిం చాడన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మ ఒడి అని చెప్పి కేవలం ఒక్కరికే అందజేసి మోసం చేశా రన్నారు. కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు అందజేశామన్నారు. 4వేలకు ఫించనును ఒకే సారి పెంచా రన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిం చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కాగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమాన్నిచంద్రబాబు ఏ ర్పాటు చేసి, దానిపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఏడాది పాలనలో సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలయ్యాయని, త్వరలోనే మరికొన్ని హామీలు అమలు కానున్నాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దోచుకో వడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసిందన్నారు. నాడు రోడ్లపై వెళ్లాలంటే నరకయాతన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం సుఖంగా వెళ్లే పరిస్థితికి ప్రజా ప్రభుత్వం తీసుకువస్తుం దన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే చంద్ర బాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం పరిశీలయకులు గొర్రెల శ్రీధర్, దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు జయరాజు, వేమగిరి వెంకట్రావు, టీవీ రంగారావు స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ 9 రోజుల హుండీ ఆదాయం రూ.1.59 కోట్లు

**నేటి ప్రభాత సూర్య**
మిశ్రమ బంగారం 279 గ్రాములు మిశ్రమ వెండి 14 కిలోల 700 గ్రాములు స్వామి వారికి కానుకలుగా వచ్చావి
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఇటీవల నిర్వహించిన తొమ్మిది రోజుల హుండీ లెక్కింపులో మొత్తం రూ.1,59,52,901 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు వెల్లడించారు. హుండీలో డబ్బుతో పాటు మిశ్రమ బంగారం 279 గ్రాములు, మిశ్రమ వెండి 14 కిలోల 700 గ్రాములు స్వామి వారికి కానుకలుగా వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓలు పర్యవేక్షకులు ఇతర ఆలయ సిబ్బంది ఈ కార్యాచరణలో పాల్గొన్నారు. భద్రత చర్యల కోసం ఎస్‌పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా శ్రీ శివరామకృష్ణ భజన మండలి సభ్యులు కూడా హుండీ లెక్కింపులో పాల్గొని సేవలు అందించారు.


## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



**నేటి ప్రభాత సూర్య**
పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కంగ్టి మండల విద్యాధికారి యండి. రహిమొద్దీన్ అన్నారు. బుధవారం తడ్కల్ సముదాయ పరిధిలోనీ ప్రాథమి కొన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ప్రతి రోజు విద్యార్థుల హాజరు నమోదు చేయాలని ఆయన చూపించారు విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని ఉపాధ్యాలకు చూసించరు అనంతరం పాఠశాలలోని రికార్డులను , తరగతి గదులను పరిచీలించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం



## బ్రిటన్ కింగ్‌తో టీమ్ఇండియా ఫొటోషూట్

టీమ్ఇండియా పురుషుల, మహిళల క్రికెట్ జట్లు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాయి. పురుషుల జట్టు ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్ ఆడుతుండగా, మహిళల టీమ్ ఆతిథ్య జట్టుతో వైట్ బాల్ సిరీస్‌లో తలపడుతోంది. అయితే ఈ గ్యాప్‌లో పురుష, మహిళల జట్లు మంగళవారం లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్‌ను మర్యాదపూర్వకంగా కలిశాయి. ఆయనతో కలిసి రెండు జట్లు, మేనేజ్‌మెంట్ ఫొటో దిగారు. ఈ ఫ్రేమ్‌లో ఆటగాళ్లతోపాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రాజీవ్ శుక్లా ఉన్నారు. అనంతరం కింగ్ చార్లెస్ ప్లేయర్లతో సరదాగా కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా పురుషుల పర్యటనలో ఇప్పటికే మూడు టెస్టులు పూర్తయ్యాయి. తొలి, మూడో మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ నెగ్గగా, ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ఇండియా విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జూలై 23- 27 మధ్యలో జరగనుంది. ఈ టెస్టుకు మాంచెస్టర్ ఓల్డ్ టఫోర్డ్ వేదిక కానుంది. ఈ సిరీస్‌లో టీమ్ఇండియా సజీవంగా ఉండాలంటే నాలుగో టెస్టు నెగ్గాల్సిందే.

## టాపార్డర్ వైఫల్యంతోనే ఓటమి

### మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ



టాపార్డర్ వైఫల్యంతోనే ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌లో టీమిం డియా ఓటమిపాలైందని మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ అన్నాడు. రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చి నప్పుడు టాపార్డర్‌కు ఏమైందని ప్రశ్నిం చాడు. ఒక్క బ్యాటర్ మెరుగ్గా రాణించినా ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు. భారత బ్యాటర్ల వైఫల్యం తీవ్ర నిరాశకు గురి చేసిందని అసహనం వ్యక్తం చేశాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిం డియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. ఓ దశలో భారత్ గెలిచేలా కనిపించింది. కానీ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ చివరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత ఓటమి లాంఛనమైంది. షోయబ్ బషీర్ వేసిన బంతి సిరాజ్ బాగానే డిఫెన్స్ చేసినా.. నెమ్మ దిగా వెళ్లి వికెట్లను తాకింది. దాంతో భారత్‌కు ఓటమి తప్ప లేదు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినా రవీంద్ర జడేజా పోరాటం ఆకట్టుకుంది. దాంతో అందరూ అతనిపై ప్రశంసల జల్లు కురిపించారు. టీమిండియా ఓడినా బాధగా లేదని పోస్ట్‌లు పెట్టారు. అయితే జడేజా పోరాటం బాగానే ఉన్నా.. టాపా ర్డర్, మిడిలార్డర్ బ్యాటర్లకు ఏమైందని సౌరవ్ గంగూలీ ప్రశ్నించాడు.'భారత ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ సిరీస్‌లో భారత్ బ్యాటింగ్ చేసిన తీరు చూస్తే.. ఈ 193 పరుగుల లక్ష్యాన్ని సునాయసంగా చేధించాల్సింది. జడేజా ఒంటరి పోరాటం చూసి భారత బ్యాటర్లు కచ్చితంగా నిరా శకు గురై ఉంటారు. ఎందుకంటే ఈ సిరీస్‌లో 2-1తో ఇం గ్లండ్‌పై ఆధిక్యం సాధించేందుకు ఇదో సువర్ణవకాశం. ముఖ్యంగా తమ సామర్థ్యానికి తగ్గట్లు ఆడలేదనే విషయాన్ని గ్రహించి భారత ఆటగాళ్లు మరింత బాధపడి ఉండొచ్చని నేను అనుకుంటున్నాను. టాపార్డర్ బ్యాటర్లలో ఒక్కరు రాణించినా ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచేది. జడేజా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. అతను ఇలా బ్యాటింగ్ చేస్తున్నంత కాలం తన కెరీర్‌ను కొనసాగిస్తాడు. అతను చాలా కాలంగా జట్టులో ఉన్నాడు. దాదాపు 80 టెస్ట్‌లు, 200కి పైగా వన్డేలు ఆడాడు. అతని బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ గురించి ప్రత్యే కంగా చెప్పాల్సిన పనిలేదు. జడేజా ఒక ప్రత్యేకమైన ఆట గాడు. గత కొన్నేళ్లుగా అతని బ్యాటింగ్ ఎంతో మెరుగైంది. ఎంతో అనుభవం కలిగిన జడేజా జట్టులో కీలకంగా మారాడని సౌరవ్ గంగూలీ చెప్పుకొచ్చాడు. 193 పరుగుల లక్ష్యచేధనకు దిగిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే ఆలౌటైంది. రవీంద్ర జడేజా(61 నాటౌట్), కేఎల్ రాహుల్(39) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. నాలుగో టెస్ట్ మాంచెస్టర్ వేదికగా జూలై 23 నుంచి ప్రారంభం కానుంది.




## రోహిత్, కోహ్లీ ఉంటే.. గెలిచేదేమో!

### బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్య



దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెం ట్ ప్రకటించిన తర్వాత యువ టీమిండియా.. తొలి సారిగా ఇంగ్లాండ్ పర్యటన చేస్తూ,ఆకట్టుకుంటుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లు ముగి సేసరికి 1-2తో వెనుకంజలో నిలిచినా, ఇప్పటి వరకు జరిగిన ఈ టెస్టుల్లో మన టీమే పైచేయి సాధించింది. మ్యాచ్‌లో చాలా భాగం వరకు ఆధి పత్యం ప్రదర్శించింది. ఇక మూడో టెస్టులో అనుభ వం లేక పోవడం వల్ల టీమిండియాకు ఓటమి పాలైందని పేర్కొంటున్నారు చాలామంది. ముఖ్యంగా రోహిత్, కోహ్లీ ఉంటే కథ వేరుగా ఉండేదని, ఈ మ్యాచ్ లో కచ్చితంగా విజయం సాధించేవారమని భారత అభిమానులు చర్చ జరుపుతున్నారు. తాజాగా దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యానించారు.


## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్‌టైమ్ టీ20 ర్యాం కింగ్స్‌ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్ టీ20 రేటింగ్స్‌ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు. విరాట్ కెరీర్‌లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్‌లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మురీడు ఫార్మాట్‌లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్‌తో విరాట్, సూర్య కుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్‌లో 125 టీ20 మ్యాచ్‌ల్లో 137.04 స్ట్రైకరేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## ఆగస్ట్‌లో రాజాసాబ్ ఫస్ట్ సింగిల్

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్‌కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. 'బాహుబలి' తర్వాత ఆయన సెలబ్రిటీ స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమా నుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్-టైనర్ 'ది రాజా సాబ్' మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపిం చి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభా స్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియ ర్‌గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్‌ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్‌తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీవలే విడుదలైన టీజర్‌కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్‌కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్‌పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్‌కు కూడా, తన మాస్ మేజిక్‌ని చూపించబోతున్నారట.





## తల్లిదండ్రులైన కియారా, సిద్ధార్థ దంపతులు



బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిల యన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియ జేస్తు న్నారు. తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా-సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకొచ్చింది. షేర్షా' సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు- కియారాతో పాటు- సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా

## ఓటిటికి రెడీ అవుతున్న తమ్ముడు



వరుస ఫ్లాపులతో సతమత మవుతున్న నితిన్.. ఈసారి కెరీర్‌లోనిలబడాలంటే ఖచ్చి తంగా హిట్ కొట్టాలనే ఉద్దే శంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకు డు వేణు శ్రీరామ్ తెరకెక్కిం చిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆక ట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ - సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్డ్ టాక్‌తో కలెక్షన్ల పరంగా బల హీనపడింది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్‌లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్‌కు మారుతున్నట్లు తెలుస్తోంది.

## వార్-2పై పెరుగుతున్న అంచనాలు

డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది.




Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.